## ఎంటీఎన్‌ఎల్‌కు షాక్

న్యూఢిల్లీ, నవంబర్ 12: ఎంటీఎన్‌ఎల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రుణాల చెల్లింపుల్లో సంస్థ విఫలమైంది. పలు బ్యాంకుల వద్ద తీసుకున్న రూ. 5,492 కోట్ల రుణంతోపాటు రూ.234.28 కోట్లు వడ్డీ కలుపుకొని రూ.5,726.29 కోట్ల రుణాలు చెల్లింపుల్లో విఫలమైంది. ఈ విషయాన్ని సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థకు రూ.32,097.28 కోట్ల రుణాలు ఉన్నాయి. కంపెనీ కన్సాలిడేటెడ్ రూ.798 కోట్ల ఆదాయంతో పోలిస్తే 40 రెట్ల అధికంగా రుణాలు ఉన్నాయి.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

T.N.No.: 28-CWMLGDS-ET-2024-25. తేది:11.11.2024 PUB/1129

భారత రాష్ట్రపతి తరఫున వ్యవహరిస్తున్న చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్/లాలాగూడ వారు టెండరు నెం. 28-CWMLGDS-ET-2024-25, ముగింపు తేది 03.12.2024 11.00 గం.వరకు కలిగిన దాని కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే బిడ్డర్లు తమ ఒరిజినల్/మార్పు చేయబడిన బిడ్లు దాఖలు చేయగలరు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫరు స్వీకరించినను అది తిరస్కరించబడును.

కాంట్రాక్టర్లు నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొ. వంటి IREPS పోర్టల్‌లో లభించే ఆన్‌లైన్ చెల్లింపు విధానాల ద్వారా మాత్రమే టెండరు డాక్యుమెంటు ధర మరియు బయానా నిమిత్తం ఈ టెండరుపై చెల్లింపులు చేసేందుకు అనుమతించ బడతారు. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రిసీప్ట్‌లు, FDR మొదలగు వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.సం.1 టెండరు నం. 28-CWMLGDS-ET-2024-25 తేది: 11.11.2024, పని వివరణ: క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్ వద్ద లార్జ్ కాంపొనెంట్స్‌తో సహా, బోగి ఫ్రేమ్స్ గ్రిట్/షాట్ బ్లాస్టింగ్ ద్వారా క్లీనింగ్ మరియు పేయింటింగ్. సుమారు వ్యయము: రూ. 3,29,72,246.19/- (మూడు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల నలభై ఆరు రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే), బయానా: రూ. 3,14,900/- (మూడు లక్షల పద్నాలుగు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే), పూర్తిచేయు కాలము: 24 నెలలు, ముగింపు తేది: 03.12.2024న 11.00 గం.ల వరకు.

1. వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
2. టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీస్ బోర్డ్ గల ప్రదేశం: చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాలాగూడ, సికింద్రాబాద్-500017.

తదుపరి టెండర్ నిబంధనలు/ వివరాలు (టెండర్ డాక్యుమెంట్‌లో లభించును) కొరకు మరియు టెండర్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్, సవరణ కొరకు మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ను దర్శించండి.

చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్

ఇ-టెండరు నోటీసు నం. 452/DRM/W/GNT PUB/1130

దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు 06-12-2024న 15.30 గంటల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1 టెండరు ఐడి: 2742, Sr. DEN/DEN: నార్త్, పని వివరణ: DEN/ NORTH/ సెక్షన్ పరిధిలో LCsకు మెరుగుదలలు. సుమారు విలువ: రూ. 1,91,07,137/- బిడ్ సెక్యూరిటీ: రూ. 2,45,500/-

1. ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది 06-12-2024న 15.30 గంటల వరకు. సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ www. ireps.gov.inకు లాగాన్ అవ్వండి.
2. ఏదైనా తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డివిజినల్ రైల్వే మేనేజర్, (పనులు), గుంటూరు.

నం. NW/148/WIII/Tender Notice/2024-25 తేది: 11.11.2024 PUB/1131

టెండరు వివరాలు www.ireps.gov.inలో అప్‌లోడ్ అయినది.

క్ర.సం. 1, టెండరు నం: T-202425-3-063, అథారిటీ Co-ord, టెండరు విలువ రూ. 73727164.74, బయానా: రూ. 518600.00 పూర్తిచేయు కాలం: పన్నెండు నెలలు. పని వివరణ: (SW-I) MMR-MUE సెక్షన్: NSL-TR స్టేషన్ల మధ్య కి.మీ. 30/1-2 @ కాపలా గల LC No.11 బదులుగా RUB యొక్క ప్రతిపాదిత నిర్మాణం. (SW-II) MMR-MUE సెక్షన్: NSL-TR స్టేషన్ల మధ్య కి.మీ. 32/0-1 @ కాపలా గల LC No.13 బదులుగా RUB యొక్క ప్రతిపాదిత నిర్మాణం. టెండర్ ఫారం ధర: 0.

క్ర.సం. 1, టెండర్ నం: T-202425-3-063, అదే తరహా పని (50 లక్షలకు పైగా వ్యయం కొరకు): బాక్స్ పుషింగ్/ పైప్ జాకింగ్ టెక్నిక్‌తో కూడిన వంతెన లేదా కాస్టింగ్‌తో కూడిన వంతెన పని యొక్క నిర్మాణంతో కూడిన ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ పని మరియు PSC స్లాబ్/ PSC గర్డర్/PSC బాక్స్ యొక్క లాంచింగ్.

పై టెండరు 03.12.2024న 15.00 గంటలకు మూసివేయబడును.

సీనియర్ DEN/ Co-ord/ నాందేడ్.

E-T.N.No. 07/DY.CSTE/CN/GTL/2024 తేది: 12-11-2024 PUB/1132

దిగువ పనుల కోసం సమర్ధ ప్రాధికారి ఆమోదంతో భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారు 06.12.2024న 11.00 గం. వరకు ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

క్ర.సం.1, టెండరు నం: G-SG-CN-ROR-12-2024 పనిపేరు: గుంతకల్ వెస్ట్ మరియు మల్లప్ప గేట్ మధ్య రైల్ ఓవర్ రైల్ (ROR) డబుల్ లైన్‌కు సంబంధించి S&T పనులు. (1) గుంతకల్ వెస్ట్ స్టేషన్ వద్ద డిస్ట్రిబ్యూటెడ్ ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుకు సంబంధించి MACLS అవుట్‌డోర్ మరియు ఇండోర్ పనులు. (2) మల్లప్పగేట్ స్టేషన్ వద్ద MACLS అవుట్‌డోర్ మరియు ఇండోర్ పనులు (ప్రస్తుత Kyosan make EI కు మార్పు) (3) గుంతకల్ వెస్ట్ స్టేషన్ (కి.మీ. 0.00 నుండి కి.మీ. 2.00 వరకు) & మల్లప్పగేట్ స్టేషన్ (కి.మీ. 8.10 నుండి కి.మీ. 9.64 వరకు) వద్ద S&T గేర్ల యొక్క షిఫ్టింగ్. పని అంచనా విలువ: రూ. 14,42,33,175.59, బయానా: రూ. 8,71,200.00, పూర్తిచేయు కాలం: 15 (పదిహేను) నెలలు, బిడ్డింగ్ విధానం: రెండు ప్యాకెట్ విధానం.

1. బిడ్ డాక్యుమెంట్, ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగాన్ అవ్వండి.
2. టెండరుదార్లు టెండరు దాఖలు కాలం ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ కోసం చూడవలెను (ఆన్‌లైన్ జారీ మాత్రమే).

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజినీర్/(నిర్మాణం)/గుంతకల్.

A1440

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి



# ద్రవ్యోల్బణం దడ.. దడ..

### అక్టోబర్‌లో 14 నెలల గరిష్ఠంగా నమోదు • ఏకంగా 6.21 శాతానికి చేరిక
### ఆర్బీఐ లిమిట్ దాటేసిన ధరల సూచీ • కొండెక్కిన ఆహారోత్పత్తులే కారణం

న్యూఢిల్లీ, నవంబర్ 12: ద్రవ్యోల్బణం దడ పుట్టిస్తున్నది. గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏకంగా 14 నెలల గరిష్ఠ స్థాయిని తాకింది మరి. మంగళవారం జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) విడుదల చేసిన వివరాల ప్రకారం అక్టోబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతంగా నమోదైంది. నిరుడు ఆగస్టులో 6.83 శాతంగా ఉండగా.. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి దరిదాపుల్లో గణాంకాలు ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రిటైల్ ఇన్‌ఫ్లేషన్ కట్టడికి పెట్టుకున్న గరిష్ఠ సహన పరిమితి (6 శాతం)నీ తాజా గణాంకాలు దాటేశాయి. నిజానికి గత ఏడాది సెప్టెంబర్ నుంచి ఆర్బీఐ నిర్దేశించుకున్న 6 శాతంలోపే ద్రవ్యోల్బణం గణాంకాలు నమోదయ్యాయి. కానీ గత నెల మాత్రం ఆ హద్దు చెరిగిపోయింది. ఇక ఈ ఏడాది సెప్టెంబర్‌లో 5.49 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నిరుడు అక్టోబర్‌లో 4.87 శాతంగానే ఉన్నది.

### ఇదీ సంగతి..

అక్టోబర్‌లో కూరగాయలు, పండ్లు, వంట నూనెలు, ఇతర కొవ్వు పదార్థాల ధరలు బాగా పెరిగినట్టు తాజా గణాంకాల్లో తేటతెల్లమైంది. అంతకుముందు 3 నెలల నుంచే ఈ సెగ కనిపిస్తున్నా.. సంబంధిత ప్రభుత్వ వర్గాల చర్యల లేమితో తీవ్రత పెరుగుతూపోయింది. అయితే పప్పుధాన్యాలు, గుడ్లు, చెక్కెర, ఇతర తీపి పదార్థాలు, మసాలా దినుసుల ధరలు తగ్గుముఖం పట్టినా ప్రయోజనం లేకపోయింది. ప్రస్తుతం కిలో కూరగాయల ధర రకాన్నిబట్టి రూ.60-90 పలుకుతున్నది. పండ్ల ధరలు కిలో రూ.150-300 ఉండగా, ఆయిల్ ప్యాకెట్లు రూ.120-150 లేనిదే రావడం లేదు. ఇక కిలో చికెన్ రూ.250కి అమ్ముతుండగా, డజను గుడ్లు రూ.70 పెట్టి కొనాలి. అన్ని రకాల పప్పుధాన్యాల ధరలు సైతం బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.120-180 మధ్యే ఉన్నాయి.




### వడ్డీరేట్ల కోతలు లేనట్టేనా..

చాలాకాలం తర్వాత ఆర్బీఐ తమ ద్రవ్య విధానాన్ని కఠినం నుంచి న్యూట్రల్‌కు గత నెల్లోనే మార్చింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు ఇకపై తగ్గే అవకాశాలున్నాయని అటు వ్యాపార, పారిశ్రామిక వర్గాలు, ఇటు రుణగ్రహీతలు సంబురపడ్డారు. కానీ తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఈ ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. డిసెంబర్‌లో జరిగే ద్రవ్యసమీక్షలోనూ రెపోరేటు యథాతథంగానే ఉండేలా ఉన్నది. లేదంటే పెరిగేందుకూ ఆస్కారముందన్న అంచనాలు వినిపిస్తుండటం గమనార్హం.

### కోలుకున్న పారిశ్రామికోత్పత్తి?

ఈ ఏడాది సెప్టెంబర్‌లో దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 3.1 శాతానికి పెరిగింది. అంతకుముందు నెల ఆగస్టులో ఇది మైనస్ 0.1 శాతానికే పరిమితమైంది. అయితే గనులు, తయారీ, విద్యుదుత్పత్తి రంగాల్లో మెరుగైన కార్యకలాపాలు పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)ని పెంచాయని జాతీయ గణాంకాల కార్యాలయం తెలిపింది. కానీ ఈ జోష్ రాబోయే నెలల్లోనూ కొనసాగుతుందా? అన్న అనుమానాలు మాత్రం తీరడం లేదు. ఎందుకంటే గనుల రంగంలో వృద్ధిరేటు 0.2 శాతంగానే ఉండగా, విద్యుదుత్పత్తి 0.5 శాతంతోనే సరిపెట్టింది. తయారీలో మాత్రమే 3.9 శాతం ఉత్పాదకత రేటు కనిపిస్తున్నది. అంతేగాక క్యాపిటల్ గూడ్స్ విభాగం కార్యకలాపాలు మైనస్ 2.8 శాతంగానే ఉన్నాయి. ఇతర రంగాల్లోనూ గతంతో పోల్చితే వృద్ధి బాగా తగ్గింది. ఇక నిరుడు సెప్టెంబర్‌లో ఐఐపీ 6.4 శాతంగా ఉండటం గమనార్హం.

## ఆహార ధరల సెగ

పెరుగుతున్న ఆహారోత్పత్తుల ధరలు.. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయి. ఈ ఏడాది జూలైలో తగ్గినట్టే తగ్గి మళ్లీ వరుసగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతూపోయింది. ఈ నేపథ్యంలోనే అక్టోబర్‌లో వినియోగదారుల ఆహార ధరల సూచీ (సీఎఫ్‌పీఐ) ఒక్కసారిగా 10.87 శాతానికి చేరింది. అంతకుముందు నెల సెప్టెంబర్‌లో ఇది 9.24 శాతంగా ఉండగా, గత ఏడాది అక్టోబర్‌లో 6.61 శాతంగానే ఉన్నది. దీనికి తగ్గట్టే సీపీఐలోనూ పెరుగుదల చోటుచేసుకున్నది. ఇక నగర, పట్టణ ప్రాంతాలతో పోల్చితే గ్రామాల్లోనే ద్రవ్యోల్బణం సెగ ఎక్కువగా కనిపిస్తున్నట్టు ఎన్‌ఎస్‌వో చెప్తున్నది. గత నెలలో గ్రామీణ ద్రవ్యోల్బణం రేటు 6.68 శాతంగా, పట్టణ ద్రవ్యోల్బణం రేటు 5.62 శాతంగా నమోదయ్యాయి.

# భెల్ చేతికి టీఎస్‌టీపీపీ ప్రాజెక్ట్



న్యూఢిల్లీ, నవంబర్ 12: ప్రభుత్వ రంగ ఇంజినీరింగ్ దిగ్గజం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్ లేదా భెల్)కు జాతీయ బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) నుంచి తెలంగాణ ప్రాజెక్టు దక్కింది. 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న తెలంగాణ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ (టీఎస్‌టీపీపీ) ఏర్పాటులో ఎన్టీపీసీతో కలిసి పనిచేయబోతున్నట్టు మంగళవారం ఓ ప్రకటనలో భెల్ తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం నిర్వహించిన బిడ్డింగ్‌లో బీహెచ్‌ఈఎల్ అగ్రభాగాన నిలిచి విజయం సాధించింది. కాగా, ఎన్టీపీసీతో కుదిరిన ఒప్పందం కింద ప్లాంట్ డిజైన్, ఇంజినీరింగ్, నిర్మాణ తదితర పనులను భెల్ అందిస్తుంది. ఇప్పటికే ప్రధాన ప్లాంట్ నిర్మాణం కోసం కనీస ఇంజినీరింగ్ పనుల్ని మొదలుపెట్టాలంటూ ఎన్టీపీసీ నుంచి లిమిటెడ్ నోటీస్ టు ప్రొసీడ్ (ఎల్‌ఎన్‌టీపీ)ను సైతం భెల్ అందుకున్నది. ఇదిలావుంటే 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 ప్లాంట్లతో ఈ రెండో దశ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నది. మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో తొలి దశ కింద రెండు 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్లున్నాయి. వీటిలో ప్రస్తుతం ఉత్పత్తి కూడా జరుగుతున్నది. కాగా, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పూర్తిగా తెలంగాణ అవసరాల కోసం ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టును కేటాయించారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎన్టీపీసీ ఆవరణలో ఈ టీఎస్‌టీపీపీని తెస్తున్నారు. ఇటీవలే ఎన్టీపీసీ కార్పొరేట్ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో రెండో దశ ప్లాంట్ నిర్మాణం కోసం రూ.29,344.85 కోట్ల అంచనా పెట్టుబడికి ఆమోదం లభించింది. దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ ఏర్పాటుచేస్తున్న థర్మల్ పవర్ ప్లాంట్లలో 57 శాతం బీహెచ్‌ఈఎల్ భాగస్వామ్యంతోనే పూర్తవుతున్నాయి. ఈ క్రమంలో టీఎస్‌టీపీపీ ప్రాజెక్టు ఇరు సంస్థల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నది.

# హైదరాబాద్‌లో గ్లోబల్ లాజిక్ సెంటర్

హైదరాబాద్, నవంబర్ 12: హిటాచీ గ్రూపునకు చెందిన డిజిటల్ ఇంజినీరింగ్ సంస్థ గ్లోబల్‌లాజిక్..హైదరాబాద్‌లో నూతన డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 600 మంది ఇంజినీర్లు కెపాసిటీ సామర్థ్యం కలిగిన ఈ డెలివరీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఐటీ హబ్‌గా కొనసాగుతున్న హైదరాబాద్‌లోకి మరో గ్లోబల్ సంస్థ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిందని, తెలంగాణకు ఇది మరో మైలురాయి వంటిదని, డిజిటల్ ఇన్నోవేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా రాష్ట్రం ఎదుగుతున్నదన్నారు. ప్రస్తుతం నగరంలో 220 జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు) ఉన్నాయన్నారు. వచ్చే మూడేండ్లకాలంలో ఈ డెలివరీ సెంటర్ సామర్థ్యం 2 వేలకు పెంచుకోనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.



# 78 వేల దిగువకు పసిడి

• ఒకేరోజు 1,750 తగ్గిన తులం ధర

న్యూఢిల్లీ, నవంబర్ 12: బంగారం క్రమంగా దిగొస్తున్నది. రికార్డు స్థాయికి ధరలు చేరుకోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వరుసగా రెండోరోజు మంగళవారం పుత్తడి భారీగా దిగొచ్చింది. దేశీయంగా డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండటం, గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం ప్యూరిటీ కలిగిన తులం బంగారం ధర రూ.1,750 తగ్గి రూ.77,800కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.79,550గా ఉన్నది. 99.5 క్యారెట్ ధర రూ.1,750 తగ్గి రూ.77,400కి తగ్గింది. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం బంగారం ధర రూ.1,470 తగ్గి రూ.77,290కి దిగొచ్చింది.

### భారీగా తగ్గిన వెండి

బంగారంతోపాటు వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో ఢిల్లీలో కిలో వెండి రూ.2,700 తగ్గి రూ.91,300కి తగ్గింది. అంతకుముందు ఇది రూ.94 వేలుగా ఉన్నది. ఇటు హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రూ.2 వేలు తగ్గి రూ.1.02 లక్షల నుంచి లక్ష రూపాయలకు దిగింది.



### స్ట్రింగ్ మెటావర్స్
# ఆకర్షణీయం

హైదరాబాద్, నవంబర్ 12: స్ట్రింగ్ మెటావర్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.137.82 కోట్ల ఆదాయంపై రూ.12.13 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో సంతోష్ అల్తురి మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చెయిన్ కామర్స్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో వచ్చేమూడేండ్లలో 100% వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

# స్టాక్ మార్కెట్లు నేలచూపులు

ముంబై, నవంబర్ 12: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనుకావడంతోపాటు దేశీయంగా బ్యాంకింగ్, పవర్, వాహన రంగ షేర్లు క్రయ విక్రయాలు జోరుగాసాగడంతో సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. వరుసగా ఐదు రోజులుగా భారీగా లాభపడిన సూచీలు మంగళవారం అంతే వేగంతో నష్టపోయాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 950 పాయింట్ల స్థాయిలో నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 820.97 పాయింట్లు లేదా 1.03 శాతం కోల్పోయి 78,675 వద్దస్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 257.85 పాయింట్లు లేదా 1.07 శాతం కోల్పోయి 23,883.45 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లు భారీ నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.5,29,525.42 కోట్లు కరిగిపోయి రూ.4,37,24, 546.57 కోట్లు (5.18 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.

# ఇంటింటికీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్?

• ఆస్తులు, పన్నుల వివరాలన్నీ చిటికెలో లభ్యం
• స్మార్ట్ సిటీలో భాగంగా కేంద్రం కొత్త ప్రయోగం
• తెలంగాణ రాష్ట్రంలో 143 పట్టణాలు ఎంపిక
• నిధుల లేక డిజిటల్ మ్యాపింగ్ నిలిపివేత

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రతి కుటుంబంలోని సభ్యుల వివరాలతోపాటు వారి ఆస్తులు, ఇంటి పన్నులు తదితర వివరాలను తెలుసుకునేందుకు వీలుగా ఇంటింటికీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు వేయబోతున్నట్టు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్టు సమాచారం. స్మార్ట్ సిటీల నిర్మాణంలో భాగంగా ఇంటింటికీ డిజిటల్ మ్యాపింగ్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. క్యూఆర్ కోడ్ స్టిక్కరింగ్‌తో డూప్లికేషన్‌కు తావు లేకుండా పోతుందని, ప్రతి కుటుంబ సమాచారాన్ని అత్యంత కచ్చితత్వంతో పారదర్శకంగా తెలుసుకునేందుకు వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ క్యూఆర్ కోడింగ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలపై మరింత స్పష్టత రావాల్సి ఉన్నది. దేశవ్యాప్తంగా డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ బాధ్యతలను సర్వే ఆఫ్ ఇండియా (ఎస్‌వోఐ)కి అప్పగించినట్టు తెలుస్తున్నది. డిజిటల్ మ్యాపింగ్ కోసం తెలంగాణలో 143 పట్టణాలను ఎంపిక చేశారు. రాష్ట్రంలో డిజిటల్ మ్యాపింగ్ పూర్తవగానే ప్రతి ఇంటికీ క్యూఆర్ కోడ్‌తో కూడిన స్టిక్కర్‌ను అతికిస్తారు. కానీ, డిజిటల్ మ్యాపింగ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో ప్రస్తుతం ఆ పనులు ముందుకు సాగడం లేదని అధికారులు చెప్తున్నారు.

# గూగుల్ మ్యాప్స్‌తో గాలి నాణ్యత పర్యవేక్షణ

• కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చిన ఐటీ దిగ్గజం
• వారం రోజుల్లో 100కిపైగా దేశాల్లో అందుబాటులోకి

*హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): గాలి నాణ్యతను తెలుసుకునేందుకు గూగుల్ మ్యాప్స్‌లో సరికొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా వినియోగదారులు వివిధ ప్రదేశాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ)ను తెలుసుకోవచ్చు. గాలి నాణ్యతను సులభంగా తెలుసుకునేందుకు వీలుగా ప్రవేశపెట్టిన ఈ ఫీచర్‌ను వారం రోజుల్లోగా 100కుపైగా దేశాల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్టు గూగుల్ ప్రకటించింది. గూగుల్ మ్యాప్స్‌లో ఏక్యూఐ రీడింగ్‌లు అందరికీ సులభంగా అర్థమయ్యే ఫార్మాట్‌లో ఉంటాయని తెలిపింది. ఏక్యూఐ 0 నుంచి 50 లోపు ఉంటే ఆరోగ్యానికి మంచిది. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైన స్థాయిగా, 101-200 మధ్య ఉంటే మితమైన స్థాయి గా, 201-300 వరకు ఉంటే హానికర స్థాయిగా, 301-400 మధ్య ఉంటే ప్రమాదకర స్థాయిగా, 401-500 వరకు ఉంటే అత్యంత ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు.*




### ఏక్యూఐని చెక్ చేసుకోవడం ఇలా..

*ఈ ఫీచర్‌ను యాక్సెస్ చేయాలంటే వినియోగదారులు తొలుత గూగుల్ మ్యాప్స్‌కి వెళ్లాలి. అనంతరం లేయర్స్ ఐకాన్‌పై క్లిక్ చేసి, ఎయిర్ క్వాలిటీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. ఆ తర్వాత వినియోగదారులు ఏప్రాంతంలోనైనా గాలి నాణ్యతను తనిఖీ చేసుకోవచ్చు.*

# బీజేపీ లీగల్ సెల్ సభ్యుడిపై దాడి

• కత్తితో పొడిచిన ఆగంతకులు

ఖైరతాబాద్, నవంబర్ 12: హైదరాబాద్‌లో పట్టపగలే మరో దారుణం జరిగింది. ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం ఉదయం బీజేపీ లీగల్ సెల్ సిటీ కో-కన్వీనర్ ఆవుల కల్యాణ్ వంశీకర్ (45)పై గుర్తు తెలియని ఆగంతకులు విచక్షణారహితంగా దాడి చేశారు. కత్తితో ఐదు చోట్ల పొడిచాడు. వంశీకర్ తన పెంపుడు కుక్కను తీసుకుని మార్నింగ్ వాక్‌కు వెళ్లినప్పుడు ఈ ఘటన జరిగింది. అప్పటికే వంశీకర్‌ను అనుసరిస్తూ యాక్టివా స్కూటర్‌పై వచ్చిన ఆగంతకులు ఆయనను అటకాయించి ఎదురుగా నిలబడ్డారు. ఓ ఆగంతకుడు కత్తితో వంశీకర్‌ను విచక్షణారహితంగా పొడిచాడు. ఈ సందర్భంగా వంశీకర్ సెల్‌ఫోన్ కింద పడిపోవడంతో దాన్ని తీసుకుని ఆగంతకులు పరారయ్యారు. తీవ్రంగా గాయపడిన వంశీకర్.. తన పెంపుడు కుక్కను ఇంటి వద్ద వదిలిపెట్టాక సోదరుడు ఆదర్శ్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయనను గాంధీ దవాఖానకు తీసుకెళ్లగా.. వైద్యులు అందుబాటులో లేరు. దీంతో బాధితుడిని ఖైరతాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించారు. వంశీకర్ ఫిర్యాదు మేరకు బీఎన్‌ఎస్‌లోని 309(4), (6) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా, చికిత్స పొందుతున్న వంశీకర్‌ను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరామర్శించారు. వంశీకర్‌కు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి ఫోన్ చేసి ధైర్యం చెప్పారు.


వంశీకర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్

# జనవరి నుంచి కొత్త స్క్రాప్ పాలసీ

### తుక్కుగా మార్చేందుకు షాబాద్, వర్గల్‌లో కేంద్రాలు

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పాత వాహనాల నిర్మూలన కోసం వచ్చే ఏడాది జనవరి నుంచి నూతన స్క్రాప్ పాలసీని అమలు చేసేందుకు రవాణాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ విధానంలో 15 ఏండ్లు దాటిన వ్యక్తిగత వాహనాలను, 8 ఏండ్లు దాటిన వాణిజ్య వాహనాలను కాలం చెల్లినవిగా పరిగణించనున్నారు. వాటిని తుక్కు(స్క్రాప్)గా మార్చేందుకు త్వరలో రెండు కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. రంగారెడ్డి జిల్లాలోని షాబాద్, సిద్దిపేట జిల్లాలోని వర్గల్ మండలంలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం తెలంగాణలో 15 ఏండ్లు దాటిన వాహనాలు దాదాపు 21 లక్షల వరకు ఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 9 లక్షల వాహనాలను తుక్కుగా మార్చాల్సి ఉన్నది.

# తిరుపతిలో విమాన సర్వీసు రద్దు

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో అలయెన్స్ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసు రద్దుతో 48 మంది ప్రయాణికులు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ నుంచి ఉదయం 7:15 గంటలకు తిరుపతికి వచ్చే విమానం, తిరిగి 8:15 గంటలకు హైదరాబాద్ వెళ్లాల్సి ఉంది. ప్యాసింజర్స్ ఉదయమే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోగా, విమాన సర్వీసు రద్దయిన విషయం తెలుసుకొని అధికారులను నిలదీశారు. యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రెండు గంటలకుపైగా బైఠాయించారు. డబ్బులు తిరిగి చెల్లిస్తామనడంతో ప్రయాణికులు శాంతించారు.

### శ్రీవారి దర్శనానికి 6 గంటలు

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుంది.

# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

హైదరాబాద్, నవంబర్12 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి 748 దరఖాస్తులు అందాయని ప్రత్యేకాధికారి దివ్య తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్‌కు 420, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 110, విద్యుత్ శాఖకు 80, భూ సంబంధ సమస్యలపై 59, మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు 14, ప్రవాసీ ప్రజావాణికి 2, ఇతర శాఖలకు 63 అర్జీలు అందాయని పేర్కొన్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తేతెలంగాణ): వైసీపీ అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, కేసు విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి మార్చాలని కోరుతూ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. విచారణ ప్రారంభం కాగానే పిటిషన్ ఏపీకి చెందినదని జగన్ తరఫు న్యాయవాది బెంచ్‌కు చెప్పారు. మారిన పరిస్థితుల్లో కౌంటర్ దాఖలుకు కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. స్పందించిన జస్టిస్ సంజయ్‌కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అనడంతో పిటిషన్లు మరో ధర్మాసనానికి బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఏఎస్ ఓకా నేతృత్వం వహించే ధర్మాసనం ముందుకు పంపాలని రిజిస్ట్రీకి సూచించారు.